ప్రజాశక్తి

శుక్రవారం 5 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

- అదే లక్ష్యంగా పనిచేస్తాం..
- బాధ్యతలు స్వీకరించిన

ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించటమే లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా ఎస్‌పి డాక్టర్ గరుడ్ సుమిత్ సునీల్ పేర్కొన్నారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడ్డారనే ఆరోపణపై ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డిని బదిలీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఆయన స్థానంలో గరుడ్ సుమిత్ సునీల్‌ను ప్రకాశం జిల్లా ఎస్‌పిగా నియమించింది. 2015 బ్యాచ్ కు చెందిన డాక్టర్ గరుడ్ సుమిత్ సునీల్ ఎంబిబిఎస్ పూర్తి చేసి సివిల్స్ ఎగ్జామ్స్‌లో ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. ఎంపికయ్యారు. శిక్షణలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ట్రైనీ ఐఏఎస్‌గా ▶ 2లో

గొట్టిపాటి లక్ష్మికి ఘనస్వాగతం పలుకుతూ.. చేపట్టిన భారీ ర్యాలీ

మీ ఆడబిడ్డనే..ఆశీర్వదించండి..

భారీ ర్యాలీతో టిడిపి దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి..

▲ 8లో

ఓట్ల కోసం సామాజిక అస్త్రం..!

- పలు నియోజకవర్గాల్లో

తెరచాటున ఇదే వ్యూహం

- ఆయా వర్గాల్లో అభ్యర్థులు ఇదే

ఎజెండాతో భేటీలు

- అధికారం కోసం.. ఆందోళన

కలిగిస్తున్న పార్టీల పోకడలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

బిజెపి మత ఎజెండాతో ముందుకు పోతుండగా.. ఇక్కడ ప్రధాన పార్టీలు సామాజిక అస్త్రాన్ని ఎజెండాగా తీసుకొని ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తు న్నాయి. బిజెపి బాటలోనే నడుస్తున్నాయి. బిజెపికి అన్ని విధాలా మద్దతు ఇస్తున్న కూటమి తో పాటు వైసిపి కూడా ఇదే పంథాలోనే పోతోంది. అభ్యర్థుల ఎంపికలోనే ఈ తరహా పోకడలు పొడచూపాయి. ఆఖరులో ఓట్ల కొనుగోలు ఎటూ తప్పదని రూ.కోట్లు పెట్టగల అభ్యర్థులనే ఎంపిక చేశారు. ఈ లోపు జరపాల్సిన తతంగాన్ని వ్యూహాత్మకంగా నడుపుతున్నారు.

ఈ ఎన్నికల్లో సామాజిక అంశాన్ని కూటమి కన్నా వైసిపినే ఎక్కువ ప్రాధాన్యత అంశంగా తీసుకుంది. సీనియర్ నేతలను సైతం పక్కన పెట్టి బీసీల పేరుతో ఉమ్మడి ప్రకాశంలోనే రెండు సీట్లు బీసీల్లో ఒకే సామాజికవర్గానికి కేటాయించారు. పేరుకు బీసీలే తప్ప ఎవరు డబ్బు బాగా పెట్టగలరో వారినే ఎంపిక చేశారు. సామాజికంగా అంటే ఎక్కువ ఓట్లున్న సామాజికవర్గం నుంచే అభ్యర్థులను బరిలోకి దింపారు. ఇదే పార్టీల వ్యూహం. పార్టీ ఓట్లు ఎటూ ఉన్నాయి. మీ సామాజికవర్గం ఓట్లు తెచ్చుకోండి.. గెలుస్తారని చెప్పి టిక్కెట్లు ఇచ్చారు. ఇప్పుడు అభ్యర్థులు కూడా ఇదే పంథాలో వారి సామాజికవర్గం ఓట్లు నూటికి నూరుశాతం తెచ్చుకునేందుకు అన్ని రకాలుగా ప్రలోభాలతో పాటు సామాజిక అంశాన్ని కీలకంగా తీసుకొని పనిచేస్తున్నారు. కనిగిరి, కందుకూరులో వైసిపి అభ్యర్థులు ఇదే పోకడల్లో ఉన్నారు. వారికి తగ్గట్టుగానే తెలుగుదేశం అభ్యర్థులు కూడా సామాజిక ఎజెండాను వారి వర్గాల్లో ప్రయోగిస్తున్నారు. మార్కాపురంలో వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబు కూడా ఈ ప్రయోగంలో సఫలమయ్యారు. గతంలో టిడిపికి మెజార్టీగా ఉన్న వైశ్యులు ఇప్పుడు అందరూ వైసిపి వైపు వచ్చారు. అధిష్టానం ఎజెండాను సమర్ధవంతంగా నిర్వహించారు. పార్టీకి బలమైన సామాజికవర్గం ఎటూ అక్కడ ఉన్నందున ఆయన గెలుపు సునాయాసం అనే చర్చ సాగుతోంది. అదేవిధంగా ▶ 2లో

కాలువల మరమ్మతులు ఎప్పటికో.?

- ఈ పాటికే బకాయిలు

రూ.4 కోట్లపైనే..

- బిల్లుల కోసం

కాంట్రాక్టర్ల ఎదురుచూపులు

- మరమ్మతులు చేయకుంటే

విపత్తు సమయాల్లో

రైతులకు తిప్పలే..

గుర్రపు డెక్కతో నిండిపోయిన పర్చూరు-కారంచేడు వాగు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రతి ఏటా పంట చేతికి అంది వస్తుందనుకున్న సమయంలో సంభవిస్తున్న తుఫానులు, వరదల కారణంగా పొలాలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరద నీటిపారుదల కాలువలు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచనందున పంటపొలాలు ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారు. తుపానులు, భారీ వర్షాల కారణంగా సంభవించే వరదలతో జిల్లాలోని ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగునీరు నల్లమడ, రొంపేరు, వేటపాలెం, ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్‌లు, పేర్లి, తుంగభద్ర, కొల్లిమర్ల లాంటి పెద్ద డ్రెయిన్లతో పాటు పలు చిన్నపాటి డ్రెయిన్ల ద్వారా సముద్రంలో కలవాల్సి ఉంది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ డ్రెయిన్లకు సకాలంలో మరమ్మతులు చేపట్టలేదు. మరమ్మతుల పనులు వేసవిలో చేపట్టి పూర్తి చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. ప్రతి ఏటా వేసవిలో కాకుండా వర్షాలు కురిసి.. పంట కాలువలకు నీరు విడుదల చేసే నాటికి కూడా పనులు చేపడుతున్న పరిస్థితి లేదు. దీంతో అరకొరగా పనులు చేయడం వరదల కారణంగా పంట పొలాలు మునిగిపోవడం పరిపాటిగా మారింది. రైతులు మొర పెట్టుకుంటున్నా.. ప్రభుత్వం కష్ణా పశ్చిమ డెల్టాలో పంట కాలువలు, మురుగునీటి కాలువల మరమ్మతుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. పంట కాలువలు, మురుగు నీటి కాలువలు, వాగుల్లో విపరీతంగా గుర్రపుడెక్క, జమ్ము పేరుకుపోయి ఉంది. దీంతో నీటి ప్రవాహం సాఫీగా సాగే పరిస్థితి లేదు. భారీ వర్షాలు కురిస్తే వాగులు, మురుగునీటి కాలువలు పొంగి పంట పొలాలు మునిగిపోయే పరిస్థితి ఉంది.

బిల్లులు రాక ముందుకు రాని కాంట్రాక్టర్లు

సాధారణంగా వేసవిలో పంట కాలువలు, మురుగు కాలువలు, వాగులకు మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం గతేడాది రూ.13.71 కోట్ల అంచనాలతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే సకాలంలో టెండర్లు పిలిచి పనులు చేపట్టాల్సి ఉంది. పనులు నిర్వహణలో జ్యాప్యం చోటు చేసుకుంది. 2022-23 సంవత్సరానికి సంబంధించి 26 పనులు చేపట్టగా వాటికి సంబంధించిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. అంతకుముందు చేసిన పనుల తాలూకు బిల్లులు సకాలంలో రాలేదు. అరకొరగా బిల్లులు వచ్చాయి. ఈ నేపథ్యంలో సాగు, మురుగు కాలువల మరమ్మతులకు అధికారులు టెండర్లు పిలిచి కొన్ని షరతులు పెట్టారు. పనులయ్యాక బిల్లులు వచ్చేంత వరకు ఆగాలని, కోర్టుకు వెళ్లడం లాంటి పనులు చేయకూడదని షరతులు పెట్టారు. పనులు చేసినా నీటి తీరువా వసూలు అయ్యాక బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. అది కూడా అమలుకు నోచుకోలేదు. 2023-24కు సంబంధించి 44 పనులను చేపట్టారు. ఈ పనులకు సంబంధించి రూ.3 కోట్లకు పైగా బిల్లుల చెల్లింపులు జరగలేదు. మరమ్మతు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు రూ.4 కోట్లకు పైగా బిల్లులు రావలసి ▶ 2లో

సంగుపాలెంలో కలుషితమైన చెరువు

సంగుపాలెంలో దాహం కేకలు

▲ 8లో

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

సంతృప్తినిచ్చిన రెండేళ్ల పాలన

▲ 8లో

నరసింహులుకు ఘన నివాళి

గిద్దలూరు : మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్, వైసిపి నాయకుడు, ఆర్యవైశ్య సంఘ నాయకుడు కోట నరసింహులు మృతి వైసిపికి తీరని లోటని వైసిపి మార్కాపురం నియోజక వర్గ అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, గిద్దలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన కోట నరసింహులు మృతదేహాన్ని గురువారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి నరసింహులు అందించిన సేవలు మరువలేవని, మంచి మిత్రున్ని కోల్పోవడం బాధాకరమని తెలిపారు. అనంతరం నరసింహులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

అనంతరం నరసింహులుకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసులు, పోలేపల్లి నరేంద్ర,దాసరి సురేష్, గర్రె సుబ్బారావు తదితరులు ఉన్నారు.

జగనన్నతోనే సంక్షేమం : తాటిపర్తి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మాట్లాడుతున్న చంద్రశేఖర్

పేదల సంక్షేమమే ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైసిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని వైచెర్లోపల్లి, చిలకచర్ల, నందిగూడెం, యడవల్లి గ్రామాల్లో మన ఊరికి మన చంద్రశేఖర్ అన్న కార్యక్రమం గురువారం నిర్వహించారు.

పోలీసు కవాతు

చీరాల: ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని టూటౌన్ సిఐ సోమశేఖర్ అన్నారు. తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సిఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ మురళి, పోలీసు సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలతో గురువారం కవాతు నిర్వహించారు. టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని జాన్ పేట,జయంతిపేట, మరియంపేట ఐక్య నగర్, విజయనగర కాలనీలో కవాతు నిర్వహించారు.

ఓట్ల కోసం 'సామాజిక' అస్త్రం.!

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తన సామాజికవర్గంపై దృష్టి పెట్టారు. వైసిపి అభ్యర్థి వైశ్యులను ఆయన వైపు తిప్పుకున్న తీరును గ్రామాల్లో ప్రస్తావిస్తూ టిడిపి అభ్యర్థి నారాయణరెడ్డి కూడా 'మీరూ నాకు ఓటేయాలి' అని తన సామాజికవర్గం ఓటర్లను కోరుతున్నారు. ఇక్కడ రెండు వర్గాల్లో చర్చ సాగుతోంది. కులాల పరంగా రెచ్చగొట్టే వ్యూహాలు కూడా నడుస్తున్నాయి. ఇక్కడ పార్టీపరంగా వైసిపి వ్యూహం ఫలిస్తుందా? లేక టిడిపి అభ్యర్థి స్థానికంగా ప్రయోగించే సామాజిక అభ్యర్థన ఫలితం చూపుతుందా? అనేది చూడాలి. కొండపి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా నియోజకవర్గంలో అడుగుపెట్టగానే తెలుగుదేశంలో ఎక్కువగా ఉన్న తన సామాజికవర్గం ఓటర్లను రాబట్టుకొనే వ్యూహం నడిపారు. ఈ ప్రయోగంలో మంత్రి సఫలయ్యారు. అదేవిధంగా తెలుగుదేశం ఎమ్మెల్యే వీరాంజనేయస్వామి కూడా ఇదే పంథాలో వెళ్లక తప్పలేదు. వైసిపిలో ఉన్న ఈయన సామాజికవర్గం ఇప్పుడు తెలుగుదేశం వైపు చేరుతోంది. గ్రామాల్లో స్పష్టంగా సామాజిక అంశంతోనే ఎస్సీల మధ్యనే చీలిక ఏర్పడింది. ఇక్కడ అభ్యర్థులు ఎంపికలోనే ఈ భావన కీలకంగా ఉంది. అందుకే నియోజకవర్గాల్లో సామాజిక సమీకరణలు మారిపోయాయి. పార్టీల ఫిరాయింపులకు తావిస్తున్నాయి. కొన్ని చోట్ల స్థానికత పేరుతో ముందుంటున్నారు. గిద్దలూరులో తెలుగుదేశం అభ్యర్థి అశోక్‌రెడ్డి స్థానికుడు. వైసిపి నుంచి బరిలో ఉన్న నాగార్జునరెడ్డి మార్కాపురం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన్ను బదిలీ చేశారు. దీంతో తెలుగుదేశం అభ్యర్థి స్థానికతను ప్రస్తావిస్తూ గెలిపించాలని కోరుతున్నారు. ఇక్కడ తెలుగుదేశం అభ్యర్థి ప్రయోగం కొంత సానుకూలంగా కనిపిస్తోంది. దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లో సామాజికపరంగానే బలాబలాలను అంచనా వేస్తున్నారు. ఎవరి సామాజికవర్గం బలంగా ఉందో చూసుకుంటున్నారు. మిగతా వర్గాలను తమవైపు తిప్పుకునే వ్యూహాలు నడుపుతున్నారు. అవసరమైన మెజార్టీ ఏఏ వర్గాల నుంచి రావడానికి అవకాశం ఉందో వారిపై దృష్టి సారిస్తున్నారు. అసంతృప్తులు, అసమ్మతులు కూడా కీలకంగా మారాయి. టిక్కెట్లు రాని నేతలు తెరచాటున ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు సహకరిస్తున్నారు. రహస్య భేటీలు ఏర్పాటు చేసి.. పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. వైసిపిలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ముగ్గురికి ఉమ్మడి ప్రకాశంలో టిక్కెట్లు రాలేదు. ఇద్దరు ఇన్‌ఛార్జిలకూ రాలేదు. వీరిలో ఇప్పటికే ఒకరిద్దరు తెలుగుదేశంలో చేరగా.. కొందరు నియోజకవర్గాలకు దూరంగా ఉన్నారు. వారి అనుచరులకు ఎటు వెళ్లాలో దిశానిర్దేశం చేస్తున్నారు. ఏదేమైనా సామాజిక అస్త్రాన్నే ఎన్నికల్లో గెలుపుకోసం ఆయుధంగా తీసుకున్నారు. ఇదే ఇప్పుడు నియోజకవర్గాల్లో సామాజిక ఐక్యతను దెబ్బతీస్తోంది. ఎస్సీలను విభజిస్తోంది. బీసీల్లో చూస్తే ఇక్కడా ధర్మం కనిపించడం లేదు. డబ్బున్న బీసీలనే అభ్యర్థులుగా పెడుతున్నారు. ఇలా కూడా బీసీల్లో గందరగోళం కొనసాగుతోంది. చీరాల్లో డబ్బు లేదని చేనేతలను రెండు పార్టీలూ పక్కనపెట్టాయి. ఇక్కడ చేనేత వర్గాల నేతలు ఆందోళన కూడా చేపట్టిన సంగతి తెలిసిందే..

కాలువల మరమ్మతులు ఎప్పటికో.?

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. ఈ నేపథ్యంలో రానున్న వ్యవసాయ సీజన్‌లో అయినా పంట పొలాలు ముంపునకు గురికాకుండా ఉండాలంటే ఈ వేసవిలోనే పనులు చేపట్టాలి. అందుకోసం కనీసం రూ.7 కోట్ల నిధులు కేటాయించాల్సి ఉంది.

కొమ్మమూరు కాలువ కట్టలు పటిష్టపరచాలి

కృష్ణా పశ్చిమ డెల్టాలో దుగ్గిరాల లాకుల నుంచి చినగంజాం వరకూ ఉన్న కొమ్మమూరు కాలువ పంట అత్యంత ముఖ్యమైనది. చాలా కాలంగా ఈ కాలువకు పూర్తిస్థాయి మరమ్మతులు జరగలేదు. చాలా చోట్ల కట్టలు కోతకు గురై బలహీనంగా ఉన్నాయి. కాలువ చివరి భూములకు సాగునీరు అందాలంటే కాలువకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేయాలి. నీరు విడుదల చేస్తే కట్టలకు గండ్లు పడే ప్రమాదం ఉంది. ఈ పంటకాలువకు మురుగు కాలువలు, వాగుల నుంచి కూడా ప్రమాదం పొంచి ఉంది. భారీ వర్షాలు కురిసిన అన్ని సందర్భాల్లోనూ కొమ్మమూరు కాలువకు గండ్లు పడటం పరిపాటిగా మారింది. ప్రతి సంవత్సరం భారీ వర్షాల కారణంగా పంట పొలాలు మునిగి రైతులు నష్టపోతున్నారు. కొమ్మమూరు కాలువ కట్టలు పటిష్టపరచాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి గుర్రపు డెక్కను తొలగించాలని కోరుతున్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

(మొదటిపేజీ తరువాయి)

ఆయన పనిచేశారు. అనంతరం గ్రేహౌండ్స్ అసల్ట్ కమాండర్‌గా, విశాఖ రేంజ్ పరిధిలో నర్సీపట్నం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్ఈబి ఏఎస్‌పిగా, ఓఎస్‌డిగా విధులు నిర్వహించారు. శ్రీకాకుళం ఎఎస్పీగా, కాకినాడ ఏపిఎస్‌పి మూడవ బెటాలియన్ కమాండెంట్‌గా, విశాఖపట్నం డిసిపిగా, ఎస్ఐబి ఎస్‌పిగా పనిచేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనిచేసిన అనుభవం రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆయనకు ఉపయోగ పడనుంది.

బాధ్యతల స్వీకరణ

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్‌పిగా గరుడ్ సుమిత్ సునీల్ గురువారం రాత్రి జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్‌పికి ఏఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్‌పి (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్‌పిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో :: ఒంగోలు

ఓ.ఎస్.నెం.115/2023

బిట్వీన్:
బొడ్డు చైత్ర మరియు ఇతరులు (మైనర్లు అయినందున గార్డియన్ ప్రతినిధిగా తల్లి దివ్య ద్వారా) ... వాదులు/ పిటీషనర్లు

మరియు

బొడ్డు వాసుదేవరావు మరియు 6గురు ఇతరులు ... ప్రతివాదులు/ రెస్పాండెంట్లు

టు,
బొడ్డు వాసుదేవరావు, తండ్రి. వెంకటరావు, డి.నెం.2-45ఏ, చండ్రపాలెం గ్రామం, గంగవరం శివారు, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523 225

పై నెంబరు వ్యాజ్యములో మీకు ఆరు నెలలుగా ఎన్నిసార్లు సమన్లు జారీ చేసిననూ మీరు ఉద్దేశ్య పూర్వకముగా సమన్లు నిరాకరిస్తూ ఉన్నారు. కనుక శ్రీ కోర్టు వారు మీ హాజరుకై ది.18-04-2024 నాటికి వాయిదా వేసి యున్నారు. ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు కోర్టులో స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల దావా మీ పరోక్షమున విచారణ చేయబడును.

/// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ///

గన్నెపూడి శ్రీనివాస సుబ్రహ్మణ్యమ్
శ్రీమతి ఎస్. విజయకుమారి
ఒంగోలు వాదుల తరపు న్యాయవాదులు
ది.04-04-2024 ఒంగోలు

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE.

Arbitration Claim Petition No. 56/ 2023

M/s. Shri Ram Chits (P) Limited,
Ongole-II Branch - Disputant
Vs
BOMMINENI MURALIKRISHNA
and others - Opponents

Notice

1st Opponent is **Bommineni Muralikrishna,** S/o. **Singaiah,** Aged about 41 years, Hindu, R/o: D.No.3-107, Mukthinuthalapadu, Near Ramalayam, Ongole (MD), Prakasam Dist.523262.

3rd Opponent is **Bodduluri Sureh,** S/o. **Bodduluri Srinivasa Rao,** Aged about 40 years, Hindu, R/o:-D.No.2-136, Boddu Rai Bazar, Mukthinuthalapadu, Prakasam Dist.523262.

5th Opponent is **Mekala Murali Mohan,** S/o. **Meakala Seshaiah,** aged about 38 years, R/o:- D.No.3-124, Main Raod, Mukthinuth-alalpadu, Prakasam Dist-523262.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.1,76,485/- (Rupees One lakhseventy six thousand fourhundred and eighty five only)** against you, you are hereby Summoned / Notice to appearin this Tribunal (Deputy Registrar of Chits) in person on the **16/04/2024** at O/o Deputy Registrar Of Chits, Ongole, **10.30 A.M.** in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents up on which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

బిట్వీన్ :
1). సమ్మెట వెంకటేశ్వర్లరావు @ వెంకటేశ్వర్లు
2) కొండేటి లక్ష్మి కుమారి .....పిటీషనర్లు
and
నిల్ .... రెస్పాండెంట్లు

పై నెంబరు పిటిషన్ ను పిటీషనర్లు 1వ వారికి భార్య, 2వ వారికి తల్లి గారైన సమ్మెట మంగమ్మ గారికి చెందిన పిటీషను నందు తెలియజేసిన ఓరియంటల్ ఇన్సూరెన్సుమొత్తమునకు తాము వారసులమని అందుకు వారిపేరిట సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించవలసినదిగా కోరుచు పై నెంబరు పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు విషయమై శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయవర్సమని ఉత్తర్వులు ఇచ్చినందున అందు విషయమై ఎవరికి ఏవిధమైన అభ్యంతరములు ఉన్నచో ది.16-04-2024వ తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు నందు మీరు ప్రత్యక్షము గా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను, లేని యెడల సదరు పిటిషను నందు ఎవరికి ఏ విధమైన అభ్యంతరములు లేవని పరిగణించి తీర్మానించబడునని ఇందు మూలము గా తెలియజేయడమైనది.

వాయిదా: 16-04-2024

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఒడుగు రాంబాబు
పిటీషనర్ల తరుపు న్యాయవాది
రేపల్లె.

దావా సమను

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No : 2/2020

బిట్వీన్
కోలగాని సుబ్బారావు ....వాది
V/s
చల్లగిరి కోటయ్య మరియొకరు ... ప్రతివాదులు

To
D1) చల్లగిరి కోటయ్య, తండ్రి పిచ్చయ్య వెల్లలచెరువు గ్రామం, పోస్ట్ సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీరు ఒకటవ ప్రతివాది అయివుండి ఇందును గురించి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు ఇందు నిమిత్తమై నీకు ఏమైనను అభ్యంతరములు ఉన్న యెడల 25-4-2024 వ తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపవలయును.లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలకముగా తెలియపరచడమైనది. తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
04-4-24
పంచాగ్నుల రమేష్,
అడ్వకేట్, అద్దంకి,
బాపట్ల జిల్లా,
సెల్ నెంబరు : 9948788290

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం:1/2022

నడికట్టు నారాయణరెడ్డి .... పిటీషనరు
వర్సెస్
దొండ్లేటి సుబ్బారెడ్డి మరియు వగైరాలు..రెస్పాండెంట్లు

టు,
దొండ్లేటి సుబ్బారామరెడ్డి(ఆర్2),
తండ్రి సుబ్బారెడ్డి, శాశ్వత నివాసం కొష్టాలపల్లె గ్రామము, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం : హనుమంతునిపాడు రోడ్డు, 1వ లైను, అర్బన్ కాలనీ, కనిగిరి టౌను, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు పిటిషనులో పరిహారము నిమిత్తం పిటిషనరు, నీమీద పిటిషను దాఖలు చేసినందున నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసులు పంపించినను అవి జారీకానందున శ్రీ కోర్టు వారు నీ హాజరు నిమిత్తం వాయిదా తే:12-04-2024 ది అయి ఉన్నది. కావున పై తేదీన ఉదయం గం.10-30 ని.లకు నీవు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనిచో నీ పరోక్ష మున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 12-0 4-2024.
పొదిలి
తేదీ: 04- 04-2024.
ఇట్లు
ఎమ్.వి.రమణ కిషోర్,
బీకాం. ఎల్.ఎల్.బి,
అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9948139224.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No: 1697/2022
IN
O.S.No.1268/2022

Between :-
కోట వెంకటేశ్వర్లు .... వాది
మరియు
సిరికొండ బ్రహ్మయ్య ....ప్రతివాది

To:
సిరికొండ బ్రహ్మయ్య, తండ్రి రామకోటయ్య, హిందువు, వయస్సు 45 సం.లు, వ్యాపారం, నివాసం డోర్ నెంబర్ .9-102/1, 2, తూర్పు బజారు, గిన్నెల్సామి రోడ్డు, రెవిన్యూ వార్డు నెం.9, చీమకుర్తి గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో మరియు పై ఐ.ఎ. నందు ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టుద్వారా నోటీసు పంపినను తీసుకోనందున గౌరవ కోర్టువారు మీకు నోటీసులు జారీచేయు నిమిత్తము తేది:29.04.2024కు వాయిదా వేసి మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయము 10:30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున పై దావాను విచారించి తీర్మా నించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు,
తేది:03-04-2024.
ఇట్లు
పి.శ్రీనివాసులు,
హైకోర్టు న్యాయవాది,
రూం నెం.11, ఎ-బ్లాక్,
అడ్వొకేట్ ఛాంబర్స్,
ఒంగోలు,ప్రకాశం జిల్లా
సెల్ : 9440660695

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని యర్రగుడిపాడు సర్పంచి రామిశెట్టి హేమలత ,రామిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు గురువారం టిడిపిలోకి చేరారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిఎన్. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు అడకా స్వాములు, జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, యడ్లపల్లి రామబ్రహ్మం,మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.రాఘవరావు, వేల్పుల శ్రీను, మండల నాయకులు గొల్లపూడి సుబ్బారావు,ఓగూరి బ్రిరయ్య, పుట్టబ్రహ్మయ్య, కొండ్రుగుంట రాఘవ, జనసేన అధ్యక్షుడు పల్లపుశివ,పోతురాజు,అత్యాల యేసోబు, బెల్లం కోటేశ్వరరావు, హరిబాబు, శేషగిరిరావు,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని పెరిదేపి గ్రామంలో బాబుష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావిపాటి సుధాకర్, రావిపాటి వెంకటరావు, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎస్‌పురం :మండల పరిధిలోని పెద్దరాజుపాలెం పంచాయతీలో సూపర్ సిక్స్ పథకాలపై గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోడేటి పెద అల్లూరయ్య, టిడిపి నాయకులు నాగిశెట్టి చిన మాలకొండయ్య, దాసరి మల్లికార్జున, రామిశెట్టి వెలిగొండయ్య, కె. వెంకట కొండయ్య, ముప్పాళ్ళ నరసింహారాజు, బండారు మల్లికార్జున, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శీలం రాముకు పరామర్శ

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామానికి చెందిన వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శీలం రాము అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత గురువారం సోమరాజుపల్లి వచ్చి శీలం రామును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకురాలు పల్లా అనురాధ, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పింఛను కోసం అవస్థలు

ప్రజాశక్తి - శింగరాయకొండ

పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులకు కష్టాలు తప్పలేదు. బుధవారం బ్యాంకుల నుంచి 30 శాతం నగదు రావడంతో పింఛన్లు పంపిణీ చేశారు. మిగిలిన వారు గురువారం ఉదయం 7 గంటలకు ఇస్తామని చెప్పాడు. దీంతో వృద్ధులు, వికలాంగులు ఉదయాన్నే సచివాల యాల వద్దకు చేరుకున్నారు. సచివాలయ సిబ్బంది 11 గంటల తర్వాత వచ్చారు. దీంతో వృద్ధులు, వికలాంగులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకు నుంచి డబ్బులు తీసుకొని రావటం ఆలస్యమైందని సిబ్బంది చెప్పినప్పటికీ వద్దులు వినే పరిస్థితి కనిపించలేదు.

రాజగోపుర కలశ ప్రతిష్ట

ప్రజాశక్తి - శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండలోని శ్రీవరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో దక్షిణ రాజగోపుర కలశ ప్రతిష్ఠ సంప్రోక్షణ కార్యక్రమం వికసన క్షేత్రపాలక కాలభైరవ స్వామి వినాయక నూతనబింబ ప్రతిష్ట కార్యక్రమం గత నాలుగురోజులుగా వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాంతి కళ్యాణం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాముర్తి మాధవరావు, కమిటీ సభ్యులు మట్ట లక్ష్మీరాజ్యం చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు గోకరాజు పాపయ్య నాయుడు రాజు కోటేశ్వరమ్మ, ఆలయ ఇఒ పి. కృష్ణవేణి, అర్చకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : చెవిరెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల

మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. వెలిగండ్లలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్ బాబు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, జడ్‌పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జడ్‌పిటిసిలు మడతల కస్తూరి రెడ్డి, ఓకే రెడ్డి, దంతులూరి ప్రకాశం, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతి రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాగూర్ యాదవ్, దేవ సహాయం, ఎలికా నారాయణ, ఆవుల నారాయణరెడ్డి, గంజి రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

పిసిపల్లి : తనకు ఒక అవకాశమిస్తే కనిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. పిసిపల్లిలో వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఒంగోలు పార్లమెంట్‌తో పాటు కనిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం.ప్రసాద్ రెడ్డి , పిసిపల్లి సొసైటీ అధ్యక్షుడు పోలు జయరాంరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శీలం సుదర్శనం,ఎంపిపి అత్యాల జఫన్యా , వైసిపి నాయకులు భూమి రెడ్డి కొండారెడ్డి, మూలె రాజశేఖరరెడ్డి, వై.మోహన్‌రెడ్డి, పోలు గణేష్ రెడ్డి, తాళ్లూరి మరియమ్మ , బాలసాని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎస్‌పురం : వైసిపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తన గెలుపుకోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. అనంతరం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, దద్దాల నారాయణ యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు. కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి, ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, సచివాలయ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలతో కావూరి విజయరాజు

షర్మిలను కలిసిన కావూరి

ప్రజాశక్తి-మద్దిపాడు

కాంగ్రెస్‌పార్టీ సంతనూతలపాడు నియోజక వర్గ సీటు స్థానికులకు కేటాయించాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కావూరి విజయరాజు మాదిగ కోరారు. హైదరాబాదులోని లోటస్ పాండ్‌లో ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ రాజు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజకవర్గంలో మొదటి ప్రాధాన్యత మాదిగలకు ఇవ్వాలన్నారు. అందులోనూ స్థానికంగా ఉండే వారికి అవకాశం కల్పించాలని కోరారు. అందుకు షర్మిల సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా బ్రదర్ అనిల్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు విజయరాజు తెలిపారు.

మాజీ సైనికుడు మృతి

అర్ధవీడు : అర్ధవీడుకు చెందిన మాజీ సైనికుడు చందా వేణుగోపాల్ గుండెపోటుతో గురు వారం తెల్లవారు జామున మృతిచెందాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వేణుగోపాల్ మృతదేహాన్ని మాజీ సైనికుల మండల అధ్యక్షుడు డాక్టర్ మౌలాలి, కార్యదర్శి మహబూబ్ బాషా, మాజీ సైనికులు సందర్శించి నివాళ లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

మద్యం వాహనం బోల్తా

చీమకుర్తి : దుకాణాలకు మద్యం సరఫరా చేస్తున్న బొలెరో వాహనం బోల్తా కొట్టింది. దీంతో మద్యం బాటిళ్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పేర్నమిట్ట ప్రభుత్వ మద్యం డిపో నుంచి చీమకుర్తి మండలంలోని దుకాణాలకు సరఫరా చేసేందుకు బొలెరోలో బీరు ,లిక్కరు సీసాల కేసులు తీసుకొని వెళ్తున్నారు. చీమకుర్తి తూర్పు బైపాస్ రోడ్డు సమీపంలోకి ఎండ వేడిమికి బొలెరో వెనుక టైరు పగిలింది.దీంతో అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఆ సమయంలో వాహనంలో 150 బీరు,150 లిక్కరు కేసులు ఉన్నట్లు తెలిసింది. పేర్నమిట్ట డిపో ఎక్సైజ్‌శాఖ ఎస్ఐ దేవిక, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నష్టాన్ని అంచనా వేస్తున్నారు.ఎక్సైజ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో మారయ్యబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కొత్తపట్నం : ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో బావిలో పడి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని అల్లూరు గ్రామానికి చెందిన షేక్ కాలేషా (45) అనే వ్యక్తి గత నెల 31 నుంచి కనిపించడం లేదు.ఈ క్రమంలో అల్లూరు గ్రామానికి తూర్పు వైపు ఉన్న బావిలో దుర్గంధం వెదజల్లడాన్ని స్థానికులు గుర్తించారు. ఈ విషయం గురించి ప్రచారం జరిగింది. దీంతో మతుడి భార్య షేక్ దరియాబి, ఆమె బంధువులు బావి వద్దకు వెళ్లి పరిశీలించారు. బావిలో ఓ వ్యక్తి మృతదేహం బాగా ఉబ్బి దుర్వాసన వెదజల్లుడాన్ని గుర్తించారు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న కొత్తపట్నం ఎస్ఐ సాంబశివరావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బావి లోంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతుడు కాలేషా వలిగా బంధువులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. మతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

అక్రమంగా తరలిస్తున్న 77 బస్తాల రేషన్ బియ్యాన్ని గురువారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. అందిన సమాచారం మేరకు సిఎస్‌పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో మినీ లారీలో తరలిస్తున్న 77 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నెల్లూరుకు చెందిన మినీ లారీ డ్రైవర్ ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని, లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు స్వాధీనం చేసినట్లు ఆయన తెలిపారు.

రేషన్ దుకాణాల్లో ఆర్‌డిఒ తనిఖీ

పోలీసులు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో కనిగిరి ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ సిఎస్‌పురంలోని మూడు రేషన్ దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని నిల్వలను పరిశీలించారు. నిల్వల్లో హెచ్చు తగ్గులు ఉండటంతో గుర్తించి మూడో నంబర్ రేషన్ దుకాణం డీలర్ వెంకటాద్రి పై కేసు నమోదు చేయాలని తహశీల్దారు నాగుల్ మీరాను ఆర్‌డిఒ ఆదేశించారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దారు నాగుల్ మీరా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండల పరిధిలోని ఉమ్మడివరం గ్రామంలో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఫిరోజ్ ఫాతిమా తెలిపారు. వారి వద్ద రూ.2,850 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడుకి చెందిన సూరె సుబ్రమణ్యం గత నెల 31న ముండ్లమూరులో తిరునాళ్లకు వెళ్లి తిరిగి వస్తుండగా ముండ్లమూరు మండలం, చిలకలేరు వాగు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వైద్య చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుబ్రమణ్యం బుధవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

యువకుడు దుర్మరణం

పొదిలి : బైకును డిసిఎం వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పొదిలి విశ్వనాథపురం వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని నందిపాలెం గ్రామానికి చెందిన గిద్దోన్(24) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఒంగోలు వైద్యశాలకు తరలించారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెండి ఆభరణాలు చోరీ

మార్కాపురం రూరల్ : గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి రూ.1.50 లక్షల నగదును అపహరించారు. ఈ ఘటన మార్కాపురంలో గురువారం వెలుగు చూసింది. అందిన వివరాల ప్రకారం...మార్కాపురకు చెందిన తిరుపతి కిషోర్ బాబు ఒంగోలు ఎంఇఓగా విధులు నిర్వహిస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. సెలవుల సమయంలో మార్కాపురం విద్యానగర్ లోని తమ గృహానికి వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి రూ.1.50 లక్షలు విలువైన వెండి ఆభరణాలను అపహరించారు. ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించిన ఇరుగుపొరుగు వారుకిషోర్ బాబుకు సమాచారం అందించారు. ఆయన మార్కాపురం వచ్చి ఇంట్లో పరిశీలించారు. వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐలు షేక్ సైదా షేక్, మహమ్మద్ బాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

ప్రచార రథంపై నరేంద్ర వర్మ

నరేంద్ర వర్మ ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి కూటమి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేసిన నరేంద్ర వర్మ ఎన్నికల ప్రచారం గురువారం ప్రారంభించారు. అప్పికట్ల భావనారాయణ స్వామి శివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం పట్టణంలో ప్రచారాన్ని చేపట్టారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ తమకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో టిడిపి సీనియర్ నాయకులు సలగల రాజశేఖర్ బాబు, జనసేన నాయకులు నామన వెంకటశివన్నారాయణ పాల్గొన్నారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిడిపిలో చేరికలు జరుగుతున్నాయి. ఇసుకదర్శిలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో మార్టూరు బలరాం కాలనికి చెందిన వైసిపి నాయకులు, 13వ వార్డు సభ్యులు పెనబోయిన శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరికలను ఆపేందుకు వైసిపి అభ్యర్థ ప్రయత్నం చేశారు. మార్టూరులో ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు. నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేదు. ఈ సమావేశ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి.

దాతలను సన్మానిస్తున్న రోటరీ ప్రతినిధులు

పశు వైద్యశాల్లో విద్యుత్ ఆధునీకరణ

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాల్లో రోటరీ ఆధ్వర్యంలో నవీకరించిన విద్యుత్ పరికరాలను గురువారం ప్రారంభించారు. వెటర్నరీ ఎడి డాక్టర్ మోహనరావు, డాక్టర్ అశోక్, డాక్టర్ సైదయ్య, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ మాట్లాడుతూ పునరుద్ధరణ పనులు చేయించిన తర్వాత రూ.15వేల ఖర్చుతో విద్యుత్ సౌకర్యాన్ని ఆధునీకరించిన రోటరీ క్లబ్ ప్రతినిధులను, ఆర్థిక సహకారం అందించిన గుండ్లమ్మ పార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్ పోలంగంగు శ్రీనివాసరావుకు, పునరుద్ధరణ పనులకు ప్రధాన దాత నాదెండ్ల సుబ్బారావుకు ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్ పోలంగంగు శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, హాస్పిటల్ పనులు దగ్గరుండి చేయించిన గోనుగుంట సుబ్బారావు, పటేల పోతురాజు, కట్టా సుబ్బారావు, నారా శ్రీనివాసరావును శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సెక్రటరీ హరిబాబు, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, షేక్ మొహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, నర్రా శ్రీలక్ష్మి, మలాది శ్రీనివాసరావు పొల్గన్నారు.

విశిష్టమైనది బాపట్ల చరిత్ర

జిల్లా అవతరణ కరపత్రం ఆవిష్కరణలో ఆర్‌డిఒ రవీందర్

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలోని అన్నీ జిల్లాల్లో కెల్లా బాపట్ల జిల్లా అనేక రకాలుగా విశిష్టమైన స్థానం కలిగి ఉందని ఆర్డిఒ గంధం రవీందర్ అన్నారు. బాపట్ల జిల్లా ద్వితీయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఖ్యాతిని తెలిపే కరపత్రాలను కలెక్టరేట్ వద్ద ఆయన గురువారం విడుదల చేశారు. రాష్ట్రంలో బాపట్ల జిల్లా తొలిసారిగా చారిత్రక యుగంలోకి ప్రవేశించిందని అన్నారు. ఆంధ్రుల చరిత్ర బాపట్ల జిల్లాలోనే ప్రారంభమైందని అన్నారు. తెలుగు పద్యానికి పట్టం కట్టిన పుట్టినిల్లు బాపట్లని అన్నారు. తెలుగు సాహిత్యం ఇక్కడే ఓనమాలు దిద్దుకుందని అన్నారు. ఆంధ్ర మహాభారతాన్ని గట్టెక్కించిన బాపట్ల జిల్లా ఎర్రాప్రగడ, శ్రీనాథుడు వంటి ఎందరో మహాకవులు ఇక్కడ నడయాడారని గుర్తు చేశారు. బాపట్ల జిల్లా ఖ్యాతి అనన్య సామాన్యమైనదని అన్నారు. అంధ్రో ద్యమానికి పురిటిగడ్డ బాపట్లని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు ఇక్కడే బీజం పడిందని అన్నారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, పర్చూరు తహశీల్దరు సిహెచ్ సుబ్బయ్య, అర్‌ఐలు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ గంధం రవీందర్

జార్జి కళాశాలలో టెక్నో కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి - మార్కాపురం

స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాల్లో గత రెండు రోజులుగా నిర్వహించిన ఎమ్మెర్జ్ 2024 గురువారం ముగిసింది. 450టెక్నికల్ పేపర్లు, 120పోస్టర్ ప్రెసెంటేషన్లలో 40 కళాశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వాలిడెక్టరీలో వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, ప్రోత్సాహక బహుమతులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి రాజబాబు, డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య, కన్వీనర్ డాక్టర్ పిపిఎస్ నాయక్, ప్రొఫెసర్ వైవి ఆది సత్యన్నారాయణ అందచేశారు. కళాశాల అందించే వసతులను విద్యార్థులు అందిపుచ్చుకొని పోటీ ప్రపంచంలో నెగ్గాలని కోరారు. తద్వారా కళాశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఒడిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న యాజమాన్యం

ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - పొదిలి

ఆర్టీసి డిఎంకు ఎంప్లాయిస్ యూనియన్ వినతి పత్రం ఇచ్చినప్పటికీ తమ సమస్యలపై యూనియన్ నాయకులతో చర్చించక పోవడం, సమస్యలు పరిష్కరించక పోవడంతో ఎంప్లాయిస్ యూనియన్ రెండు రోజులు గేటు మీటింగ్‌లు నిర్వహించారు. ఆ తర్వాత ఈ నెల 1నుండి చేపట్టిన నిరాహార దీక్షలు గురువారంకు నాలుగో రోజుకు చేరాయి. యూనియన్ రాష్ట్ర నాయకులు కొండలు రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షల్లో కండక్టర్ పి సాంబశివరావు, డ్రైవర్ కెపి బాబుకు దండలు వేసుకుని నిరాహారదీక్షల్లో కూర్చున్నారు. మొదటిరోజు డిఎం చర్చలకు పిలిపించారని, అయితే తాము ప్రతిపాదించిన డిమాండ్లు తన పరిధిలో లేవని, ఆందోళనను విరమించాలని కోరినట్లు చెప్పారు. తమ ప్రధాన డిమాండ్లు అయిన ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఉద్యోగులపై కక్ష సాధింపులు చర్యలకు పాల్పడుతూ నిబంధనలను తుంగలో తొక్కి ఉద్యోగులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ఆరోపణలు చేసి ట్రాన్స్‌ఫర్‌కు కారణమైన ట్రాఫిక్ సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. అప్పటివరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని అన్నారు. పొదిలి డిపో సిఐ ట్రాఫిక్ సూపరింటెండెంట్ పోస్ట్ ఇక్కడ అవసరం లేనప్పటికీ ఎస్‌టిఐ ఆరేళ్ల క్రితం రిలీజింగ్‌పై వచ్చి పై అధికారులను మేనేజ్ చేస్తూ ఇక్కడే కొనసాగుతున్నారని, ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 5, 6తేదీల్లో జిల్లాలోని అన్ని డిపోల్లో ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతారని తెలిపారు. అప్పటికి అధికారులు తమ సమస్యలు పరిష్కరించకపోతే తదుపరి కార్యాచరణలో భాగంగా ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

నాల్గవరోజు దీక్షలు చేస్తున్న ఆర్టీసి ఉద్యోగులు

టిడిపి పథకాల కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జీవితమంతా బూటకపు రాజకీయాలు, శవ రాజకీయాలు, బూటకపు ప్రచారాలే తప్ప మరోటి లేదని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఆరోపించారు. మండలంలోని కొప్పరం ముస్లిం కాలనీలో గురువారం పర్యటించారు. ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజలకు, వికలాంగులకు అవగాహన కల్పించారు. పింఛన్లు అందక వృద్ధులు సచివాలయాల వద్ద పడిగాపులు కాసి మృతి చెందుతున్నారని జగన్‌రెడ్డి వృద్ధులను చంపి శవ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ పాపం వైసిపిని వెంటాడి భూస్థాపితం చేయడం ఖాయం అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటింటికి తిరిగి రూ.4వేల పింఛన్ ఇచ్చే బాధ్యత టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి షేక్ మస్తాన్‌వలి (బోడే), షేక్ ముల్లా సుభాని, ముజాఫర్ కాలే, షేక్ ఇబ్రహీం, నెంబర్ మౌలాలి, ధూపాటి ఏసోబు, తెల్లపోలు రమేష్, చేవూరి వాసురెడ్డి, కొనికి గోవిందమ్మ, గుమ్మా జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న హర్షవర్ధన్

నవోదయ పరీక్షల్లో సమీనాబాను

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

నవోదయ పరీక్షల్లో స్థానిక మణి కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన విద్యార్థిని సమీనాబాను 6వ తరగతి ప్రవేశానికి ఎంపికైనట్లు సెంటర్ డైరెక్టర్ కె ఇబ్రహీం తెలిపారు. నవోదయ కోచింగ్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే సమీనా బాను సీటు సాధించటం హర్షణీయమని అన్నారు. విద్యార్థిని తోపాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

విద్యార్థిని సమీనాబాను

బస్సుయాత్ర స్థలాన్ని పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

'మేమంతా సిద్ధం' సభాస్థలం పరిశీలన

ప్రజాశక్తి - పొదిలి

సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్ర ఏప్రిల్ 7న ప్రకాశం జిల్లా పొదిలికి చేరుకుంటున్న సందర్భంగా దొనకొండ అడ్డరోడ్డు వద్ద జరుగుతున్న సభాస్థలి ఏర్పాట్లను మార్కాపురం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య గురువారం పరిశీలించారు. అనంతరం నాయకులకు పలు సూచనలు చేసి సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కెకెమిట్ల ఎంపిపి, జడ్‌పిటిసి, మోరబోయిన మురళీకృష్ణ, అక్కిదాసరి ఏడుకొండలు, వైసిపి మండల అధ్యక్షులు మోరా శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సిసికెఆర్ శ్రీనివాసరెడ్డి, కంకణాల రమేష్, యువ నాయకులు ఏలూరి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఇంకొల్లులో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

అధిక ఉష్ణోగ్రతలు, వడగాలులు కారణంగా స్థానిక బొమ్మల సెంటర్ వద్ద ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం గురువారం ఏర్పాటు చేశారు. ప్రతి రోజు తాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు సురేష్, రేణుక, ఎఎస్ఓ పుష్పలత పాల్గొన్నారు.

వైసిపిలోకి ఆహ్వానిస్తున్న హనిమిరెడ్డి

హనిమిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని పాత మాగులూరు గ్రామానికి చెందిన 25 కుటుంబాలు వైసిపిలో నాయకులు పిల్లి రామిరెడ్డి, కారసాని కోటిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి అద్దంకి అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి సమక్షంలో వైసిపిలో గురువారం చేరారు. వీరికి హనిమిరెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి పరిశీలకులు కైపు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

భానుడి భగభగ..

- వేడితీవ్రతకు ఉక్కిరి బిక్కిరవుతున్న చిన్నారులు, వృద్ధులు
- ఆందోళన చెందుతున్న ప్రజలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

భానుడు భగభగమంటున్నాడు. దీంతో ఇప్పుడిప్పుడే ఉక్కపోత మొదలవుతోంది. వారం రోజులుగా ఎండ తీవ్రత పెరుగుతూ వస్తోంది. భానుడి ప్రతాపం పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గురువారం యర్రగొండపాలెంలో ఉష్ణోగ్రత 41 డిగ్రీలకు చేరింది. ఎండ తీవ్రత కారణంగా మధ్యాహ్నం నుంచే ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వేసవి నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు చిన్నారులు స్మింగ్ పూలులో మునుగుతున్నారు. వృద్ధులు చెట్ల సేద తీరుతూ శీతల పానియాలు తాగుతున్నారు. చిన్న పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎండ తీవ్రతో అవస్థలు పడుతున్న మహిళలు

స్విమ్మింగ్ పూల్‌లో మునుగుతున్న చిన్నారులు

డోలా సుబ్బమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి -శింగరాయకొండ

కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాతమూర్తి డోలా సుబ్బమ్మ సంస్మరణ సభ టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి , అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీ ఎమ్మెల్యే గుండపునేని అచ్యుత్ కుమార్, టిడిపి కందుకూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ, యువ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డి, టిడిపి నాయకులు దామచర్ల పూర్ణ చంద్రరావు, పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి , జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి శ్రీపతి సతీష్, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, కొండ్రగుంట శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య, బెల్లం సత్యనారాయణ. మంత్రి శ్రీనివాసరావు యక్కల తులసిరాం పాల్గొని సుబ్బమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట, దామచర్ల సత్య

పేదల సంక్షేమానికి కృషి : కరణం

ప్రజాశక్తి - చీరాల

పేదల సంక్షేమానికి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషజ చేస్తున్నట్లు వైసిపి చీరాల నియోజక వర్గ అభ్యర్థి కరణం వెంకటేష్ తెలిపారు. మండల పరిధిలోని తోటవారిపాలెం చంద్రమౌళి కాలనీ, రంగారావుపేటలో వైసిపి నాయకులు, కార య్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సచివాలయ, వాలంటీరు వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారుల వద్ద అందిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అధ్యక్షుడు ఆసాది అంకాల రెడ్డి, గుత్తి శ్రీనివాసరావు, అందే సాంబయ్య, గోలి సుబ్బయ్య, అవ్వారు రాంబాబు, ఉట్ల నారాయణ, జన్జనం సుబ్బారావు, నాదెండ్ల కోటేశ్వరరావు, గుమ్మడి చిన్న బాబు,పర్వతనేని శ్రీనివాసరావు, నాదెండ్ల ప్రతాప్,దేవరపల్లి బాబురావు, జానా చిరంజీవి,గుమ్మడి సంజీవరావు, గుమ్మడి దేవరాజు, మార్పు ఇరిమియా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కరణం వెంకటేష్

మాట్లాడుతున్న ఎంఎం. కొండయ్య

మహిళల అభివృద్ధికి కృషి

టిడిపి చీరాల నియోజక వర్గ అభ్యర్థి ఎంఎం.కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు టిడిపి చీరాల నియోజక వర్గ అభ్యర్థి ఎంఎం.కొండయ్య తెలిపారు. పట్టణంలోని 21వ వార్డులో టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను ఆధ్వర్యంలో మహిళలతో ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ మహిళల అభివద్ధి కోసం సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు కర్పూరపు సుబ్బలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

చీరాల మండలం కావురివారిపాలెం పంచాయతీ పరిధిలోని పాలిబోయినవారి పాలెంకు చెందిన 25 కుటుంబాల వారు టిడిపిలో చేరారు.ఎంఎం. కొండయ్య వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కౌతరపు జనార్దన్, గ్రామ పెద్ద భోగిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, భోగి రెడ్డి పెద వెంకారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలి

టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి- వెలిగండ్ల

టిడిపి నాయకులు, కార్యకర్తలతో విస్తతస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. తనకు ఒక అవకాశమిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, శ్యామల కాశిరెడ్డి, బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు గవదకట్ల పెదమాల కొండయ్య, చిలకల కష్ణారెడ్డి,రాష్ట్ర టిడిపి ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి గవదకట్ల హరికష్ణ,వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మొటాటి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో బూచేపల్లి

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడులోని పడమర హరిజన పాలెంనకు చెందిన 20 కుటుంబాల వారులో గురువారం వైసిపిలో చేరారు. వైసిపి దర్శి నియోజక అభ్యర్థి బూచేపలి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మేరువ సుబ్బారెడ్డి, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంభంలో...

కంభంరూరల్ : మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన నరాల కేశవ రెడ్డి,నరాల చెన్న కష్ణారెడ్డి తమ అనుచరులతో గురువారం వైసిపిలో చేరారు. అదేవిధంగా అర్ధవీడు మండలం మాగుటూరు పంచాయతీ పరిధిలోని బసిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఆవుల చెన్నారెడ్డి వైసిపిలో చేరారు. వైసిపి గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సోదరుడు కష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేశారు. కృష్ణమోహన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో అశోక్‌రెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - గిద్దలూరు

మండల పరిధిలోని ఉయ్యాలవాడకు చెందిన పలువురు గురువారం టిడిపిలో చేరారు. టిడిపి గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేశారు. అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మర్రెబోయిన చంద్రశేఖర్ యాదవ్, చెన్నబోయిన శ్రీనివాసులు, కొమ్మునూరి దానం వారి అనుచరులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న విజయకుమార్

సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి - మద్దిపాడు

మండల పరిధిలోని కొలచన కోట గ్రామంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి విజయ ఇంటిటికీ తిరిగి టిడిపి అధికారంలో వస్తే అమలు చేసే పథకాలు, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, ఎంపిటిసి అద్దేపల్లి దుర్గా భవాని, క్లస్టర్ ఇన్‌ఛార్జి దేవభక్తుని ప్రసాద రావు , జనసేన మండల అధ్యక్షులు నున్నా బాల సుబ్రమణ్యం, మోపర్తి అబ్బయ్య చౌదరి, మోపర్తి రామారావు, గంటా వెంకట శేషయ్య , గంటా శ్రీను, రాయపాటి రామాంజనేయలు పాల్గొన్నారు.

పూసపాడులో అవగాహన కల్పిస్తున్న పుష్పలత

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని పూసపాడు సచివాలయం వద్ద స్వీప్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ డిటి విజయ భాస్కరరెడ్డి మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటు కొరకు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నమోదు కాబడిన ఓటర్లు అందరూ పోలింగ్ రోజున తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఓ జె పుష్పలత, విఆర్ఓ బాబు పాల్గొన్నారు.

తెల్లజొన్న పంట కోత ప్రయోగం నిర్వహించిన అధికారులు

తెల్లజొన్న పంట కోత ప్రయోగం

ఎకరాకు 18 నుండి 20 క్వింటాళ్ల దిగుబడి

ప్రజాశక్తి - అమర్తలూరు (చెరుకుపల్లి)

రైతులు పండించిన పంటలను కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని, ఎవరికైనా మద్దతు ధర రాకపోతే రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని వ్యవసాయ శాఖ అధికారి ఉయ్యూరు లోకేశ్వరి తెలిపారు. మండలంలోని కూచిపూడి, పెదపూడి, మూల్పూరు, యడవూరు గ్రామాల్లో సాగు చేసిన తెల్లజొన్న ప్రస్తుతం కోత దశలో ఉందని, రైతులందరూ కనీస మద్దతు ధరకు మాత్రమే అమ్మాలని సూచించారు. పెదపూడి గ్రామంలో తెల్లజొన్న పంట కొత్త ప్రయోగాన్ని గురువారం నిర్వహించారు. 25చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన పంటకోతలో 23.660గ్రాముల దిగుబడి అంచనా వేయగా, ఎకరాకు 18నుండి 20క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తెల్లజొన్న ప్రభుత్వ మద్దతు ధర క్వింటా రూ.2090, మొక్కజొన్న కనీస మద్దతు ధర క్వింటా రూ.2090, పచ్చ జొన్న క్వింటాలు రూ.3180 చొప్పున ప్రభుత్వం ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులందరూ మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోకుండా ఉండాలని కోరారు. మద్దతు ధర లభించనిచో సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకుంటే ప్రభుత్వమే కొనుగోలు చేయిస్తుందని సూచించారు.

బియ్యం పంపిణీ పరిశీలిస్తున్న తహశీల్దారు నాగరాజు

బియ్యం పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పోలూరు గ్రామంలో తహశీల్దారు నాగ రాజు బియ్యం పంపిణీ విధానాన్ని పరిలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్డు దారునికి బియ్యం తప్పనిసరిగా పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో విఆర్ఓ, విఆర్ఏలు పాల్గొన్నారు.

సంగుపాలెంలో దాహం కేకలు

◆ జలజీవన్ మిషన్ నిధులు వినియోగించని పంచాయితీ ◆ పాలకుల అధిపత్య పోరుతో గ్రామస్తులకు తప్పని నీటి తిప్పలు

చందోలు, సంగుపాలెంలో నిరుపయోగంగా పంపు షెడ్లు

గ్రామస్తులతో మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

తీర ప్రాంత గ్రామాల్లో త్రాగునీటికి తలడిల్లుతున్నారు. వివిధ గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటాయి. మరికొన్ని గ్రామాల్లో భూమిలో నీరు ఉప్పుగా మారాయి. దీంతో త్రాగునీటి కోసం ప్రజలు తహ తహ లాడుతున్నారు. త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందించాల్సిన ప్రభుత్వ గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో త్రాగు నీటిసమస్య ప్రజలను మరింతగా పట్టిపీడిస్తోంది.

పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామం తీవ్ర త్రాగునీటి ఎద్దడి ఎదుర్కొంటోంది. గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటాయి. గ్రామంలోని చెరువు నీరు కలుషితమైంది. సంగుపాలెం హరిజనవాడ ప్రజలు మూడు కిలోమీటర్లు వెళ్లి చందోలు సమీపంలో వేసిన త్రాగునీటి చేతిపంపుల నుండి ద్విచక్ర వాహనాలపై క్యాన్లలో పట్టుకొని తెచ్చుకోవాల్సి వస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ ఈ గ్రామంలో త్రాగునీటి కోసం తిప్పలు తప్పడం లేదు. గ్రామానికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో గాదె వెంకటరెడ్డి ఎంఎల్ఏగా ఉన్న కాలంలో చెరుకుపల్లి మండలం కుంచల వారిపాలెం సమీపంలో పడవల కాలువ కుడికట్ట అంచున బోర్లు వేసి నీటి పథకం ఏర్పాటు చేశారు. చందోలు, సంగు పాలెం, కోడూరు గ్రామాలకు త్రాగునీటి సమస్య తీర్చేం దుకు అక్కడ నుండి పైపు లైన్లు వేశారు. పథకం నిర్వహణ సక్రమంగా లేక కాలగమనంలో పథకం మూలబడింది. దీంతో చేసేదిలేక గత టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామానికి చెందిన జాలాది లోకారాజ్యుడు (లోకయ్య) చొరవ తీసుకొని ప్రభుత్వ సహకారంతో చందోలు - సంగుపాలెం రహదారి మార్గంలో గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో త్రాగునీటి కోసం రెండు చోట్ల విద్యుత్ మోటార్లు బిగించాడు. అక్కడి నుండి సంగుపాలెం గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే విధంగా పైపులైన్లు ఏర్పాటు చేశారు. రాను రాను ఆయా పైపుల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయింది. అదీగాక భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రస్తుత పరిస్థితుల్లో మోటార్లు సైతం నీటిని పైకి తోడే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో చేసేదిలేక మోటర్లు బిగించిన ప్రాంతంలోనే త్రాగు నీటిని కోసం రోడ్డు మార్జిన్లో ఐదు వరకు చేతిపంపులు ఏర్పాటు చేశారు. అటు చందోలు, సంగు పాలెం గ్రామాల ప్రజలకు ఈ పంపులే దిక్కయ్యాయి. అయితే ఈ పంపుల వద్దకు రావాలంటే సంగుపాలెం గ్రామ ప్రజలు మూడు కిలో మీటర్ల మేర ప్రయాణించి వ్యాన్లతో నీరు తీసుకెళ్లాల్సిందే. ఇంత జరుగుతున్నా గ్రామీణ నీటి సరఫరా విభాగం మాత్రం ఈ గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మండు వేసవిలో త్రాగునీటి కోసం గ్రామస్తులకు నీటి కష్టాలు తప్పడం లేదు. పంచాయతీ పాలకవర్గం తాగునీటి సమస్యపై పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. తాగునీటి సమస్యపై పంచాయతీ సర్పంచి, సభ్యుల మధ్య వర్గ పోరే ఇందుకు కారణమని గ్రామస్తులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామంలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు మరింతగా పెరిగాయి. ఎవరికి వారు తమకెందుకులే అనుకుంటు న్నారు. క్యాన్లతో చేతిపంపుల నుండి తెచ్చుకుంటున్నాం కదా అని సర్దుకుపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యను పట్టించు కోకపోవడంతో సంగుపాలెంలో త్రాగునీటి సమస్య మరింత జఠిలంగా మారింది. త్రాగునీటి సమస్య తీర్చాలనే యోచన లేకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామంలో ఉన్న ఊరచెరువులో వ్యర్థాలు వదులుతుం డటంతో కనీసం గేదెలకు కూడా పనికి రాకుండా చెరువు నీళ్ల కలుషితం అయ్యాయి.

రాజకీయ గ్రూపులతో మూలనపడ్డ పథకం

తోడేటి ప్రసాద్, గ్రామస్తుడు

గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చేందుకు జల జీవన్ మిషన్ ద్వారా రూ.4 లక్షలు నిధులు 2023లో మంజూరయ్యాయి. అయితే పంచాయితీ పాలకవర్గం దీన్ని తిరస్కరించింది. పంచా యతీ పాలకవర్గం ఆదిపత్య కోసం రెండు వర్గాలైంది. ఒక వర్గం తమ వైపు పైప్ లైన్లు వేసేలా తీర్మానించాలని డిమాండ్ చేసింది. మరో వర్గం సభ్యులు తమ వైపు కావాలనే పేచీ పెట్టారు. ఇరువర్గాల వివాదంతో నిధులు వినియోగానికి తీర్మానం ఆమోదించలేదు. దీంతో ఆ నిధులు మురిగిపోయాయి. వందేళ్ళ క్రితం నుండి సంగు పాలెం గ్రామానికి ఊర చెరువు ఉంది. ప్రభుత్వాలు మారు తున్నప్పుడల్లా రాజకీయాలు చోటుచేసుకుని చెరువును పాడు పెడుతున్నారు. ప్రజలకు ఉపయోగపడే కన్నతల్లి లాంటి చెరువుపై అశ్రద్ధ చేశారు. గ్రామంలో 1995లో మంచినీటి పథకం నిర్మించారు. కొంత కాలం నిర్వహణ సక్రమంగానే ఉంది. ప్రభుత్వాలు మారడంతో రాజకీయ ఆధిపత్యంతో పథకం నిర్వహణ వదిలేశారు. ఎస్సీ సామా జిక వర్గం త్రాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. చెరువును వినియోగించుకొని త్రాగునీటి సమస్యను తీర్చుకోవచ్చు. అయినా పాలకులు ముందుకు రావడం లేదు. భూగర్భ జలాలు అడుగంటడంతో చందోలుకు దగ్గరలో రోడ్డు మార్జిన్లో వేసిన మోటార్లు సైతం నీరు లాగలేకపోతున్నాయి. త్రాగునీటి సమస్యతో గ్రామం నుండి వలస వెళ్లాల్సిన దుస్థితి ఎదురవుతుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

రెండు నెలలు నీళ్ళకు ఇబ్బందే

ఎన్ వీరారావు, గ్రామస్తుడు

ప్రస్తుతం చెరువులోని నీటిని తొలగించి చెరువులు శుభ్రం చేసి కొత్తగా ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేసుకొని కొత్తనీరు చెరువులో నింపు కుంటే నీటి సమస్య అనేది ఉండదు. దీన్ని పట్టించు కునే వారులేరు. పంచాయ తీ పాలకవర్గం మాత్రం ఎప్పటికప్పుడు పబ్బం గడుపుకునే పరిస్థితుల్లోనే ఉన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్య తీర్చాలనే ఆలోచన లేకపోవడంతో ప్రజలు త్రాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతిరోజు త్రాగునీటి కోసం తిప్పలే

శ్రీనివాసరావు, సంగుపాలెం

ప్రతిరోజు త్రాగునీటి కోసం తిప్పలు తప్పడం లేదు. రోడ్డు మార్జిన్లో ఏర్పాటు చేసిన చేతిపంపుల వద్దకు వచ్చి నీళ్లు పట్టుకుని సైకిల్పై తీసుకొని వెళ్లాల్సిందే. ఈ ఎండాకాలం వచ్చిందంటే ఒకటికి నాలు గు సార్లు తిరిగి క్యాన్లలో త్రాగునీరు తీసుకెళ్లాల్సి వస్తోంది. కొనుక్కొని త్రాగే మినరల్ వాటర్ తాగితే కీళ్లు పట్టుకుపోతున్నాయి. కష్టమైనా ఈ చేతి పంపుల నీళ్లను తీసుకెళ్లి అవసరాలు తీర్చుకోవాల్సి వస్తోంది. త్రాగునీటి కోసం ఎన్నాళ్లు తిప్పలు పడాలో అర్థం కావడం లేదు. మా గ్రామానికి శాశ్వత పరిష్కారం చూపాలి.

దళిత వాడకు పైపులైన్లు వేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

తీవ్రమైనత్రాగు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామంలో చెరువును శుభ్రం చేయక పోవడం, బోర్లు మీద ఆధారపడడం వల్లే గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తిందని అన్నారు. పంచాయితీ అధికారులు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులు తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దళితవాడకు మంచినీరు అందడం లేదని, ఎస్సీ కాలనీ వాసులు మరింతగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎస్సీ కాలనీకి ప్రత్యేకమైన పైపులైను వేసి తాగునీరు సరఫరా చేయాలని కోరారు. ఆయనతోపాటు సిపిఎం నాయకులు శరత్, శామ్యూల్ ఉన్నారు.

మాల ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అద్దంకి

జై భీమ్ మాల ఉద్యోగుల కమిటీ ఎన్నిక

స్థానిక అంబేద్కర్ పరివర్తన భవన్ నందు మాల ఉద్యోగుల నియోజకవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, ఉద్యోగుల సమస్యల కోసం కృషి చేయాలని, దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కార్యాచరణకు మాల ఉద్యోగుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. మాల ఉద్యోగుల కమిటి గౌరవ అధ్యక్షులు గోపనబోయిన ఏడుకొండలు, అధ్యక్షులు గోగుల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గోపతోటి శ్యాంసన్, ఈటిఎల్ శ్రీనివాసరావు, తెలగతోటి శిరీష్, సహధ్యక్షురాలు అల్లడి వరలక్షి, ప్రధాన కార్యదర్శి యరమోతు ఆదినారాయణ, సహాయ కార్యదర్శి తిప్పాబత్తిన వెంకటరావు, కోశాధికారి నూతలపాటి హనుమంతరావు, కమిటీ సభ్యులు గోగుల వీరాంజనేయులు, దార్ల దినేష్, నూకతోటి సుబ్బారావు, చెల్లి బాబురావు, దార్ల రామకృష్ణ, నూతలపాటి నాగరాజు, గారపాటి సుబ్బారావు, బౌజంకు శ్రీనివాసరావు, దార్ల శ్రీనివాస్, దాసరి నరసయ్య, నన్నం అంజయ్య, తుళ్లూరి వీరాంజనేయులు, గోపనబోయిన సుబ్బారావు, తోట్టెంపూడి రామాంజనేయులు, గౌరవ సలహాదారులు యరమోతు నాగేశ్వరావు, వడ్డిముక్కల నాగేశ్వరావు ఎన్నికయ్యారు.

కందుల సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పొదిలి

టిడిపిలో చేరిన వారితో నాయకులు

మండలంలోని సల్లోడివారి పాలెం గ్రామానికి చెందిన 20కుటుంబాల వారు టిడిపిలో చేరారు. గ్రామంలో జరిగిన టీడీపీ ప్రచారం సందర్భంగా మార్కా పురం టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, కందుల విగ్నేష్‌రెడ్డి, సమక్షంలో గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన యర్రగొర్ల యలమంద, యర్రగొర్ల వెంకటేష్, కనకం చంటి, వేల్పుల శ్రీనివాసులు, వేల్పుల రమణయ్య, బండారు వెంకట కోటయ్య, వేల్పుల రమణమ్మ, పెమ్మని రమేష్, బండారు తిరుపతమ్మ, యర్రగొర్ల ఓబులేషు, రత్తమ్మ, వెంకటేశ్వర్లు టిడిపి కండువాలు మెడలో వేసుకుని మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాటూరి వెంకట నారాయణ బాబు (పెద్ద బాబు), ఆవులూరి యలమంద, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గుల్లపల్లిలో మాట్లాడుతున్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి

గెలుపు కోసం ఐక్యంగా..

వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ అయోధ్యరామిరెడ్డి

ప్రజాశక్తి - రేపల్లె

ఏపీలో వైఎస్ జగనే మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని వైసిపి రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ళు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చి రాజన్న సుపరిపాలనను వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజలకు అందించారని అన్నారు. సంక్షేమ పథకాలతోనే అభ్యర్థులు ఎన్నికల బరిలోకి దిగాల్సి ఉందని అన్నారు. ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు, అందించిన అనేక రకాల సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని అన్నారు. గతంలో 151సీట్లతో అధికారం చేపట్టిన వైసిపి ఈ సారి 175స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. నేడు సంక్షేమ పాలన ప్రజలు చూస్తున్నారని అన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ భేదాలు లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రతినెలా 1న వలంటీర్ వ్యవస్థ ద్వారా 80శాతం పెన్షన్ పంపిణీ చేస్తే ఇప్పుడు రెండోరోజుకి 60శాతం పంపిణీ మాత్రమే జరిగిందని అన్నారు. సచివాలయాలకు వెళ్లి తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి బయటపడాలన్నదే చంద్రబాబు ఆలోచనని ఆరోపించారు.

వేమూరు : చుండూరు మండలం మోదుకూరు గ్రామంలో గురువారం నిర్వహించిన వైసీపీ ప్రచారంలో ఎంపీ అయోధ్య రామిరెడ్డి గురువారం పాల్గొన్నారు. ఆయనకు వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు, డాక్టర్ అమృతపాణి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వైసిపి వేమూరు అభ్యర్థి వరికూటి అశోక్ బాబు, బాపట్ల పార్లమెంటు కన్వీనర్ వరికూటి అమృతపాణి ఉదయం నుండే మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రచారం కొనసాగుతున్న సమయంలోనే ఎంపీ అయోధ్య రామిరెడ్డి ప్రచారంలో పాల్గొని బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, వేమూరు అభ్యర్థి అశోక్ బాబు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బుల్లిముంత ఏడుకొండలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : రేపల్లె వైసిపి అభ్యర్థి డాక్టర్ గణేష్‌తో వైసీపీ కోఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి గురువారం చర్చించారు. గుల్లపల్లిలోని డాక్టర్ గణేష్ నివాసంలో అబ్జర్వర్ గాదే మధుసూదనరెడ్డితో కలిసి చర్చించారు. ఎన్నికల నిర్వహణపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా అయోధ్య రామిరెడ్డి, గాదే మధుసూదన్‌రెడ్డికి గణేష్ దంపతులు స్వాగతం పలికి సన్మానించారు.

మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

టిడిపితోనే మార్కాపురం జిల్లా సాధ్యం

ప్రజాశక్తి - మార్కాపురం

పట్టణంలోని 11, 12వ వార్డుల్లో 'ఇంటింటికి మన కందుల' ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డితో పాటు కందుల విఘ్నేష్‌రెడ్డి, కందుల రోహిత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా రావాలంటే టిడిపిని గెలిపించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రాబోతోందన్నారు. మార్కాపురంలో తనను గెలిపించాలని కోరారు.

వదిలేసిన స్తంభాలతో ఇబ్బందులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గ్రామాల్లో విద్యుత్ హంగులతో అభివృద్ధి పరచాలని భావించి చేపట్టిన పనులు రెండు నెలలుగా నిలిచిపోయాయి. ఆ పనుల కోసం తీసుకొచ్చిన విద్యుత్ స్థంభాలు రోడ్డు మధ్యలో వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ఐలవరంలో పూర్తిస్థాయిలో త్రీఫేస్ కరెంటును అందించేందుకు ప్రభుత్వం రూ.80లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామం మొత్తం పూర్తిగా నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి దానికి వైర్లు అమర్చి పూర్తిగా త్రీఫేస్ కరెంటు సరఫరా చేయాల్సి ఉంది. ఈపనులకు కాంట్రాక్టర్ మూడు నెలల క్రితమే పనులు ప్రారంభించారు. సగంపైగా సిమెంట్ స్తంభాలు పాతారు. మిగిలినవి రహదారిపై ఎక్కడికక్కడ పడవేశారు. వాటికి ఇనుప హ్యాంగ్లేయర్ బిగించి, పాతకుండ వదిలేయడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారాయి. ఇనుప హంగలేయర్ బిగించడంతో రహదారికి అడ్డుగా ఉండి రాత్రి వేళల్లో కాళ్లకు తగిలి గాయాల పాలవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాల నుండి రైతులు పంట ఉత్పత్తులు, ఎండు గడ్డి తరలించుకోవడానికి రోడ్లపై ఉన్న సిమెంటు స్తంభాలు, ఇనుప హంగలేయర్లు అడ్డుగా ఉండి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు చొరవచూపి రహదారిపై వేసిన సిమెంటు స్తంభాలను పాతించి పనులు పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ డిఈ భాస్కరరావు మాట్లాడుతూ కాంట్రాక్టర్ జార?ండ్ నుండి కూలీలను తరలించి పనులు చేపిస్తూ ఉంటారని, ప్రస్తుతం ఎన్నికల సమయం కావడంతో కూలీలంతా వారి సొంత ప్రాంతాలకు వెళ్లడంతో పనులు నిలిచిపోయాయని అన్నారు. త్వరలో కూలీలను పిలిపించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేస్తామని, ప్రజలకు ఇబ్బంది లేని విధంగా చూస్తామని అన్నారు. మరో వారం రోజుల్లో తిరిగి పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

రహదారిపై వేసి వదిలేసిన సిమెంట్ స్తంభాలు

టిడ్కో గృహాలను వైసీపీ నిర్వీర్యం చేసింది

జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్

ప్రజాశక్తి - రేపల్లె

టిడ్కో గృహాలను కక్షగట్టి వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆరోపించారు. పట్టణంలో నిరాదరణకు గురైన డిడ్కో గృహాల వద్ద టిడిపి కూటమి ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ 2014లో టిడిపి ప్రభుత్వం పేదలందరూ గౌరవంగా తలెత్తుకొని బ్రతికే విధంగా జి ప్లస్ త్రీ నిర్మాణాలను చేపట్టిందని గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి గత ప్రభుత్వంపై ఉన్న కక్షతో నిరుపేదలకు ఇచ్చిన ఇళ్ల నిర్మాణాలను అర్ధంతరంగా ఆపివేసిందని అన్నారు. వివిధ కేటగిరీల్లో ఆధునిక టెక్నాలజీతో నిర్మించిన గృహ సముదాయాలను పేదలకు ఇవ్వకుండా నిలిపివేసి నిర్వీర్యం చేశారని ఆరోపించారు. పేదలకోసం నిర్మించిన ఇళ్లను వైసిపి ప్రభుత్వం బ్యాంకులో తాకట్టు పెట్టుకుని రుణాలను తీసుకోవటం వలన లబ్ధిదారులైన పేదలకు బ్యాంకులు నోటీసులు పంపిస్తున్నాయని చెప్పారు. పేదల ఇళ్లను తాకట్టు పెట్టుకోవటమేనా పేదలకోసం పనిచేయడమంటే అని ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గోగినేని పట్టాభి రామారావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి, జనసేన నాయకులు

రైతులను అభాసుపాలు చేస్తున్న బ్యాంకు ?

- రుణాలకు జమ చేసుకుంటూ అప్పలపాలు చేస్తున్న ఏపిజిబి
- అడిగితే దుర్భాషలాడుతున్న మేనేజర్, సిబ్బంది

ప్రజాశక్తి-పొదిలి

ఆరుగాలం కష్టించిన పంటను చేతికి వచ్చే సరికి దళారులు తన్నుకుపోతున్న పరిస్థితులు చూస్తున్నాం. కానీ ఎపిజిబి బ్యాంకు అధికారుల తీరు దళారుకన్నా దారుణంగా మారింది. కంచే చేను మేసే చందంగా నానా అవస్థలు పడి అన్నదాతలు వ్యవసాయం చేస్తుంటే వారికి రుణాలు ఇచ్చి కోలుకోకుండానే నడివిరుస్తున్న వడ్డీ వ్యాపారులను మించి సాక్షాత్తు బ్యాంకు అధికారులు ఇబ్బందులు పెడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. తాజాగా మర్రిపూడి మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారుల నిర్వాకం ఇలాగే ఉంది. గురువారం ఈ బ్యాంక్‌లో మేనేజర్, ఫిల్డ్ ఆఫీసర్ రైతులకు పొగాకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. రైతులను నానా దుర్భాష లాడిన సంఘటనపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పొగాకు బ్యారన్‌పై తీసుకున్న రుణాలకు పొగాకు అమ్మకం ద్వారా వచ్చిన డబ్బులు పూర్తిగా చెల్లు వేసుకుంటున్నారని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ముందుగా వచ్చిన డబ్బులు అధికారులు జమ చేసుకుంటే కూలీలుగా వచ్చిన పచ్చాకు ముఠాకు, బ్యారన్ డ్రైవర్‌కు, బ్యారన్ కాల్చిన కట్టెలకు డబ్బులు ఎలా ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు రైతులను మాట్లాడు తున్నారని, వారి ఇష్టాను సారంగా ప్రవర్తిస్తున్నారని, కనీసం ఆడవారిని సైతం అలాగే మాట్లాడుతున్నారని రైతులు ఇనుకొల్లు సుబ్బారెడ్డి, సన్నపురెడ్డి రామిరెడ్డి, ఇను కొల్లు వెంకటేశ్వరెడ్డి, మారెడ్డి నరేంద్ర సూరే రామబ్రంహ రెడ్డి, ఇనుకొల్లు హనుమారెడ్డి తెలిపారు. రైతు పల్లకి వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో మేనేజర్, ఫిల్డ్ ఆఫీసర్‌లు మొదటి, రెండవ అమ్మకం డబ్బులు రైతులకు పూర్తిగా ఇచ్చేవారని, వాటితో పొగాకు కూలీలకు సంబందించిన బకాయిలు ఇచ్చేవాళ్ళమని తెలిపారు. ఇప్పుడు ఉన్నా బ్యాంక్ అధికారులు పొగాకు రైతులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. పల్లకి బసిరెడ్డి మాట్లాడుతూ తన అమ్మకంలో డబ్బులు పూర్తిగా చెల్లు వేసుకొని రూ.10వేలు ఉంచారని తెలిపారు. మొత్తం చెల్లు వేసుకొనమంటే వేలు ముద్ర వేయాలని అడుగే తున్నానని, ముందు జమ వేసుకొన్న డబ్బులకు వేలు ముద్ర అక్కర లేదా అని ప్రశ్నించారు. అనంతరం బ్యాంకు ఎదురుగా రైతులు నిరసన తెలిపారు. తమ ప్రమేయం లేకుండా తమ నగదును రుణాలకు జమ చేసుకోవడం, రైతులు, మహిళలపై దుర్భాషలాడిన తీరుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బ్యాంకు వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

రాజీనామా పత్రాలు అందజేస్తున్న వాలంటీర్లు

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

వాలంటీర్ల పట్ల ప్రతిపక్షాల కుట్రలను నిరసిస్తూ మండలంలోని వల్లాపల్లి సచివాలయం పరిధిలోని పదిమంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీ నామ పత్రాలను సచివాలయ అడ్మిన్ సెక్రెటరీకి గురువారం అందజేశారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సేవ చేసే తమ పట్ల ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేయటం బాధాకరమని అన్నారు.

సమావేశంలో టిడిపి ఎంపి అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్

వైసిపిది అరాచక పాలన

ప్రజాశక్తి - వేమూరు

రాష్ట్రంలో వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి లేకపోగా అరాచకాలు కొనసాగాయని, దీని పట్ల టిడిపి కార్యకర్తలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల పార్లమెంటు టిడిపి అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సూచించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో ప్రజలు కష్టాలు పడుతున్నారని అన్నారు. నిరుద్యోగం పెరిగి పోయిందని అన్నారు. రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇసుక, గనులు అక్రమ రవాణా కొనసాగిస్తూ వైసిపి నాయకులు అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. వేమూరు టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన సంయుక్తంగా అధికారం చేపట్టబోతు న్నాయని అన్నారు. వైసిపి నాయకులు, అభ్యర్థి చేస్తున్న అక్రమాలు, దౌర్జన్య చర్యలు పట్ల ప్రజలు విసుగు చెందినట్లు పేర్కొన్నారు. ఎన్నడు లేని వధంగా శాంతి భద్రతలు కరువయ్యాయని అన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు కుందురు, అన్నా

కలశ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - మార్కాపురం

ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో గోపుర, కలశ ప్రతిష్టా మహోత్సవం వైభంగా గురువారం నిర్వహించారు. వేడుకతో పట్టణం అంతా పండుగ వాతావరణం నెలకొంది. నూతన ధజ స్తంభం, కలశ ప్రతిష్ట వేడుకలను తిలకించేందుకు పట్టణ వాసులంతా ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అన్న సంతర్పణ చేశారు. వేడుకల్లో గిద్దలూరు ఎంఎల్ఎ అన్నా వెంకట రాంబాబు, ఆయన సతీమణి దుర్గకుమారి, కుమారుడు అన్నా కష్ణచైతన్య, కోడలు అనూష, మార్కాపురం ఎంఎల్ఎ కుందురు నాగార్జునరెడ్డి, సతీమణి కల్పనారెడ్డి, సోదరుడు కష్ణమోహన్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. దేవస్థానంలో 130ఏళ్ల తర్వాత నూతన ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది.

'మేమంతా సిద్ధం' సభను జయప్రదం చేయండి

వైసిపి దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-తాళ్లూరు

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పాల్గొనే మేమంతా సిద్ధం సభను జయప్రదం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. తాళ్లూరు మండల పార్టీ ఆఫీస్‌లో గురువారం నాయకులు, కార్యకర్తల తో ఆయన మాట్లాడారు. అంతకుముందు దర్శి పార్టీ ఆఫీసులో లంబోయినపల్లికి చెందిన పలువురు నాయకులు వైసీపీలో చేరారు. వారికి బూచేపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని బొట్లపాలెం గ్రామంలో సాయంత్రం 'మన ఊరికి మన శివన్న'కార్యక్రమంలో భాగంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డితో పాటు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు సేక వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాపిరెడ్డి, యలమందరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ధ్యేయం

టిడిపి గిద్దలూరు అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి

మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

మహిళా సంక్షేమమే తెలుగు దేశం ధ్యేయమని, ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కూటమి గిద్దలూరు కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా నాలుగో రోజు బేస్తవారిపేట మండలంలోని పెద్ద ఓబినేనిపల్లె గ్రామం నుండి ప్రారంభించి, రెట్లపల్లె, చిన్న ఓబినేనిపల్లె, సలకలవీడు, కలగొట్ల, మల్లాపురం, నేకునాంబాద్, చింతలపాలెం గొట్లమిల్లు, చట్టిచెర్ల పూసలపాడు, పందిళ్లపల్లి మోక్షగుండం, పెంచికలపాడు జేబికెపురం, సోమవారిపేట, బేస్తవారిపేట గ్రామాలలో పర్యటించారు. అక్కడి స్థానిక ప్రజలతో, గ్రామ పెద్దలతో, టిడిపి శ్రేణులతో సమావేశమై వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటనను కొనసాగించారు. గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనను, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసులరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతృప్తినిచ్చిన రెండేళ్ల పాలన

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో గత రెండేళ్ల పాలన సంతృప్తినిచ్చిందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. రానున్న కాలంలో జిల్లా ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ దినేష్ కుమార్‌ను వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఆర్‌డిఏ పీడీ టి.వసుంధర, మెప్మా పీడీ టి.రవికుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్ధన్ ఆలీ, ఐసిడిఎస్ పీడీ టి.మాధురి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబీరాణి, సచివాలయాల నోడల్ అధికారి, ఇన్‌ఛార్జి డిపిఒ ఉషారాణి, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్‌విఎస్ కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

'వడదెబ్బ' కారణంగా

ప్రాణనష్టం జరగకుండా చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వేసవి తీవ్రత దష్ట్యా వడదెబ్బ, మంచినీటి కొరతతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల దష్ట్యా మనుషులు, పశువులకు ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా చూడాలన్నారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారికి, గర్భిణులు, బాలింతలు, వద్ధులకు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారిణి బేబీరాణి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావు పాల్గొన్నారు.

మీ ఆడబిడ్డనే..ఆశీర్వదించండి..

- ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..
- దర్శిలో ఉంటూ.. వైద్యసేవలందిస్తాం..
- భారీ ర్యాలీతో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

బహిరంగ సభలో విజయకేతనం చూపిస్తున్న గొట్టిపాటి రవికుమార్, లక్ష్మి, మాగుంట, దామచర్ల

ప్రజాశక్తి-దర్శి

'మాది ఈ ప్రాంతమే.. నేను మీ ఆడబిడ్డనే.. మా తాతగారు గొట్టిపాటి హనుమంతరావు మీ అందరికీ సుపరిచితులే.. మా నాన్న గొట్టిపాటి నరసయ్య మీ అందరికీ బాగా తెలిసిన వారే... ఆయన వారసురాలిగా మీ ముందుకు మీ ఆడబిడ్డగా వచ్చి ఆశీర్వదించమని అడుగుతున్నా..' అని టిడిపి కూటమి దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శి నియోజకవర్గానికి తెలుగుదేశం కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి గురువారం మొదటిసారిగా దర్శికొచ్చిన సందర్భంగా కూటమి పార్టీల శ్రేణులు ముండ్లమూరు మం డలం, శంకరాపురం నుంచి దర్శి భారీ ర్యాలీ నిర్వహించారు. శంకరాపురం నుంచి బయలు దేరిన ర్యాలీ వేంపాడు, పోలవరం, ముండ్ల మూరు పశుపుగల్లు, పులిపాడు నుంచి దర్శి వరకు సాగింది. ఈ గ్రామాలకు చెందిన అభిమానులు పెద్ద ఎత్తున గజమాలలతో, మేళతాళాలతో గొట్టిపాటి లక్ష్మికి, మాగుంట రాఘవరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అద్దంకి నుంచి వందలాది కార్లు, మోటార్‌సైకిల్‌తో దర్శి వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా దర్శిలో గడియార స్తంభం సెంటర్లో బహిరంగ సభ జరిగింది. బహిరంగ సభలో లక్ష్మి మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తిరిగి మాకు దర్శి నియోజకవర్గంకు సేవ చేసే అవకాశం కల్పించారని, తనకు ఈ ప్రాంతంపై ఉన్న అభిమానంతో వచ్చానని చెప్పారు. వైద్య వృత్తితో పాటు రాజకీయ సేవలో ఉన్న తమ కుటుంబాలకు ఈ ప్రాంతానికి విడదీయలేని అనుబంధం ఉందన్నారు. తనకు ఈ ప్రాంతంలో సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వకుండా కనీసం పట్టించుకోని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇక్కడి అనేక సమస్యలు తన దష్టికి వచ్చాయి. వాటన్నింటినీ పరిష్కరించే దిశగా తాను కషి చేస్తానన్నారు. తాను దర్శి లోనే ఉంటానని, తాను, తన భర్త లలిత్ వైద్య వత్తిని దర్శిలోనే చేపడతామన్నారు. సామాన్య ప్రజలకు వైద్య వత్తి ద్వారా సేవలను అందిస్తామన్నారు. తనను గెలిపిస్తే.. నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెదేపా జెండాను తమ భుజాలపై మోస్తూ, కుటుంబ సౌఖ్యాలను కూడా పక్కన పెట్టి అన్ని వేళలా పార్టీని కంటి రెప్పలా కనిపెట్టుకుని వ్యయప్రయాసలకోర్చి తెలుగు దేశం పార్టీని నిలబెట్టారన్నారు. నేడు శ్రేణులంతా ఒక్కతాటిపై నిలిచి తెలుగుదేశం సత్తా చాటారని ప్రశంసించారు. గొట్టిపాటి కుటుంబం ఎప్పుడూ ప్రజాసేవలోనే ఉందన్నారు. టిడిపి బలోపేతం కోసం పనిచేస్తున్న మీరంతా ఇదే స్ఫూర్తిని కొనసాగించి దర్శి నియోజకవర్గాన్ని అత్యధిక మెజారిటీతో గెలిచి తెలుగుదేశం జెండా ఎగురవేసి నారా చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇద్దామని చెప్పారు. అందరూ ఐకమత్యంగా ముందుకు వెళ్లాలని అన్ని రకాలుగా అండగా ఉంటామని పిలుపునిచ్చారు. సభలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్, మాగుంట రాఘవరెడ్డి, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోరంట్ల రవికుమార్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రియాజ్, సభాధ్యక్షులు మరెడ్డి శ్రీనివాసులు, దర్శి మునిసిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గ జనసేన అధ్యక్షులు బోటుకు రమేష్, జనసేన నాయకులు వరికూటి నాగరాజు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘించారని

'అన్నా'పై మరో కేసు

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

ఇటీవల ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటే.. గిద్దలూరు ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుపై అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.. తాజాగా కోడ్ ఉల్లంఘించారని అన్నాపై గురువారం మరో కేసు కూడా నమోదైంది.

వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డికి స్వాగతం పలికేందుకు అన్నా వెంకట రాంబాబు ఈ నెల ఒకటిన ఎన్నికల అధికారి నుంచి కార్యక్రమానికి సంబంధించి అనుమతి పొందారు. అయితే కార్యక్రమానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలకు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా స్థానిక ఎస్వికెపి కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ మైదానంలో భోజనం ఏర్పాట్లు చేశారు. ఇది కోడ్ ఉల్లంఘన కిందకు రావడంతో మార్కాపురం నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఉప కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశాల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఆర్.సంతోష్ రావు అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పట్టణ పోలీసులు న్యాయ స్థాన అనుమతి కోసం వేచి చూశారు. గురువారం న్యాయస్థానం నుండి అనుమతి లభించడంతో అన్నా వెంకట రాంబాబు, ఆయన తనయుడు కృష్ణ చైతన్యపై గురువారం రాత్రి పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్ కేసు నమోదు చేశారు. కాగా గత నెల 17న కోడ్ అమల్లో ఉండగా ముస్లిం షాదీఖానా అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నందుకు మార్కాపురం కమిషనర్ కిరణ్ ఫిర్యాదుతో పోలీసులు అన్నా రాంబాబుతో పాటు మరో ఇద్దరిపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసు నమోదు చేసిన విషయం విదితమే..

బహుముఖ ప్రజ్ఞాశాలి సునీత్ చోప్రా

ఘన నివాళులర్పించిన ప్రజాసంఘాల నేతలు

సునీత్‌చోప్రా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బహుభాషా కోవిదుడు, అనేక ప్రజా సంఘాలకు వ్యవస్థాపకులుగా వ్యవహరించిన సునీత్ చోప్రా జీవితం ఆదర్శనీయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో గురువారం సునీత్ చోప్రా ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. తొలుత సునీత్ చోప్రా చిత్రపటానికి రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సూదనగుంట నరసింహారావు పూలమాల వేసి.. నివాళులర్పించారు. సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శులు గంటెనపల్లి శ్రీనివాసులు, కెఎఫ్ బాబు, సిహెచ్ వినోద్, టి.తిరుపతిరావు పాల్గొన్నారు.

'శ్రీపతి సతీష్'ను ఆశీర్వదించండి

పరిచయ వేదికలో పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం పిలుపు



శ్రీపతిని సత్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తన కుమారుడు శ్రీపతి సతీష్ కాంగ్రెస్ పార్టీ కొండపి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా మీ ముందుకొస్తున్నాడని, అతనిని ప్రజలు ఆశీర్వదించాలని పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం పిలుపునిచ్చారు. ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొండపి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి శ్రీపతి సతీష్ పరిచయ కార్యక్రమం గురువారం జరిగింది. శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, యువతకు ఉద్యోగాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి శ్రీపతి సతీష్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంజీవిని వంటి 'పోలవరం' పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్లెస్ బన్నీ పాల్గొన్నారు.